# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శుక్రవారం 11 07 2025

సంపుటి 1 సంచిక 72

పేజీలు : 03

UDYAM / TS-09-0148996



## విలేకరులు కావలెను

నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ఆసక్తి గల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
ఆర్.సీ. ఇన్చార్జులు
మండల రిపోర్టర్లు
క్రైమ్ రిపోర్టర్లు

73375 46647

దశ నిజం.. నిర్భయంగా.. PRESS ప్రత్యేక ప్రతినిధి తెలంగాణ
Off. Add.: H. No. 2-1-131/97, 1st floor, Rd no 6, Venkatramana Colony, Nagol, Hyderabad -TG - 500068.
www.DASHANEWS.com

(మీ వివరాలను వాట్సప్లో పంపగలరు)




## భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి

ఎల్బీనగర్ నియోజకవర్గంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనం కోసం ఆలయానికి తరలివచ్చారు.

వివరాలు 2లో




## స్టాండింగ్ కమిటీలో 14 అంశాలు

నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 5వ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 14 అంశాలు, రెండు టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దశ, హైదరాబాద్




## కర్నూలు జిల్లాలో రోడ్డు ప్రమాదం.. హైదరాబాద్ వాసులు ముగ్గురు మృతి

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు మండలంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాల్వ బుగ్గ ప్రాంతం కాశిరెడ్డినాయన ఆశ్రమం సమీపంలో ట్రాక్టర్‌ను స్కార్పియో ఢీకొట్టడంతో ముగ్గురు చనిపోయారు. పోలీసుల ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన ఆరుగురిని ఆస్పత్రికి తరలించారు. మృతులు షేక్ కమల్ బాషా(50), మున్ని(35), షేక్ నదియా(03)గా గుర్తించారు. ఈ కుటుంబం హైదరాబాద్ నుంచి కడప జిల్లాలోని మైదకూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

దశ, అమరావతి



# డ్రగ్స్ కేసులో కదులుతున్న డొంక!


**దశ, హైదరాబాద్**

కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసులో ఈగల్ టీం దూకుడుగా దర్యాప్తు చేస్తోంది. అతి పెద్ద డ్రగ్ రాకెట్ నడుస్తున్నట్లుగా గుర్తించారు ఈ కేసులో కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య అన్నమనేని కీలక సూత్రధారిగా ఉన్నట్లు గుర్తించారు. సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు , ఈగల్ టీం సూర్య అన్నమనేనిను కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ సమీపంలో పట్టుకున్నారు. అతనిదే ఆ హోటల్. అతని కారులో జరిపినప్పుడు 10 గ్రాముల కొకైన్, 3.2 గ్రాముల OG కుష్ (గంజాయి రకం), 1.6 గ్రాముల ఎక్స్‌టసీ గుళికలు స్వాధీనం చేసుకున్నారు.కొకైన్ మహిళల చెప్పుల హీల్‌లో దాచి, గులాబీ రంగు పెట్టెలో ప్యాక్ చేసి, న్యూ ఢిల్లీ నుండి "ఫాతిమా" అనే ఫేక్ పేరుతో శ్రీ మారుతి కొరియర్ ద్వారా పంపినట్లు గుర్తించారు. విచారణలో సూర్య, 2021 నుండి 2025 వరకు డ్రగ్స్ వినియోగం నుండి పూర్తిస్థాయి సరఫరాకు మారినట్లు వెల్లడించాడు. హైదరాబాద్‌లోని ప్రముఖ పబ్‌లు ప్రిజం, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్, బ్లాక్ 22, క్వేక్ అరేనా, ఎక్స్‌ోరా, బ్రాడ్‌వే వంటి చోట్ల డ్రగ్స్ వినియోగించినట్లు ఒప్పుకున్నాడు. సూర్య తన బంధువు ఫామ్‌హౌస్‌లో డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు, హర్ష, నవదీప్ రెడ్డి వంటి వ్యక్తులతో కలిసి డ్రగ్స్ వినియోగించినట్లు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. ఢిల్లీ, బెంగళూరు, గోవాలలో నైజీరియన్ డ్రగ్ ట్రాఫికర్లు నిక్, జెర్రీ, డెజ్‌మండ్,స్టాన్లీ,ప్రిన్స్ నుండి డ్రగ్స్ కొనుగోలు చేసినట్లుగా అంగీకరించాడు. ఈగల్ టీం 9 పబ్‌లపై NDPS యాక్ట్ కింద కేసులు నమోదు చేసింది. ఈ పబ్‌లలో డ్రగ్ పార్టీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు గుర్తించారు. వచ్చే వారం విచారణకు హాజరు కావాలని పబ్ యజమానులకు

..మిగతా 2వ పేజీలో

# కేసీఆర్‌కు మెడికల్ టెస్టులు

**దశ, హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. యశోద ఆస్పత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు చేస్తున్నారు. డాక్టర్ల సూచనతో కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇటీవలే ఆయన అనారోగ్యానికి గురయ్యారు. షుగర్, సోడియం లెవల్స్‌లో తేడాలు ఉండడంతో చికిత్స కోసం ఆస్పత్రిలో చేరారు. రెండు రోజుల పాటు చికిత్స తీసుకున్నారు. దాంతో బీఆర్ఎస్ శ్రేణులు అంతా ఆందోళన చెందారు. అయితే షుగర్, సోడియం లెవల్స్ కంట్రోల్లోకి రావడంతో వైద్యులు ఆయన్ని డిశ్చార్జి చేశారు. అప్పటినుంచి కేసీఆర్ నందినగర్ నివాసంలో ఉంటున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం కొద్దిగా సెట్ అవ్వడంతో మరోసారి మెడికల్ టెస్టుల చేయించుకోవాలని వైద్యులు సూచించడంతో ఆస్పత్రికి వెళ్లారు. కేసీఆర్ వెంట కేటీఆర్, హరీశ్ రావు ఉన్నారు. గతంలో ఆస్పత్రిలో ఉన్నప్పుడు కూడా పార్టీ శ్రేణులతో కేసీఆర్ భేటీ అయ్యారు. స్థానిక ఎన్నికలు సహా వివిధ అంశాలపై చర్చించారు. ఆస్పత్రిలో జాయిన్ అయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆరా తీశారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.





## కల్తీ పాల తయారీ కేంద్రాలపై ఎస్వోటీ దాడులు

**దశ, భువనగిరి:** భువనగిరి జోన్ పరిధిలో కల్తీ పాల కేంద్రాలపై ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించారు. మొన్నేవరిపంపు గ్రామంలో 80 లీటర్ల కల్తీ పాలు, 500ఎంఎల్ , హైడ్రోజన్ పెరాక్సైడ్ కెమికల్, 5 మిల్క్ పౌడర్స్ ,400 ఎంఎల్ యాసిటిక్ యాసిడ్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సామల సత్తి రెడ్డిని అరెస్ట్ చేసారు. నిందితుడు ఎల్బీనగర్, ఉప్పల్లో స్వీట్ షాపులకు కల్తీ పాలు సప్లై చేస్తున్నాడు. సామల సత్తిరెడ్డిను భువనగిరి రూరల్ పోలీసులకు అప్పగించారు. మరో దాడి భువనగిరి కనుముక్కల గ్రామంలో కల్తీ పాల కేంద్రంపై ఎస్ఓటి పోలీసులు దాడి చేసారు. నిందితుడు కుంభం రఘు మలక్పేట్, దిల్సుఖ్నగర్ స్వీట్ షాపులకు కల్తీ పాలు విక్రయిస్తున్నాట్లు నిర్ధారించారు. 100 లీటర్ల కల్తీ పాలు, 200 ఎంఎల్ హైడ్రోజన్ పెరాక్సైడ్, 7 ప్యాకెట్స్ మిల్క్ పౌడర్, స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు కుంభం రఘును పోచంపల్లి పోలీసులకు అప్పగించారు.




## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి

**దశ,రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్ నందు భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా సీఈఓ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పునర్విభజనలో భాగంగా భవిష్యత్తులో జిల్లాలో నియోజకవర్గాల సంఖ్య పెరగనున్నందున ఈవీఎంలు భద్ర పరిచేందుకు అదనపు భవనం నిర్మించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులు సీఈవో, కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన కలెక్టర్, త్వరలో కొత్త భవనం నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పోలీస్ స్టేషన్కు కోడి పంచాయితీ

**దశ, నల్లగొండ:** నకిరేకల్ మండలం గొల్లగూడెంకు చెందిన గంగమ్మ పెంపుడు కోడి పక్కనే ఉన్న రాకేష్ ఇంట్లోని గడ్డివాము వద్ద గింజలు తినేది. అయితే గింజలు తింటుందనే ఆగ్రహంతోరాకేష్‌కర్రతోకొట్టడంతోకోడి కాళ్లు విరిగిపోయాయి. తన కోడి కాళ్లు విరగొట్టిన రాకేష్ పై కేసు నమోదు చేయాలంటూ గంగమ్మ బోరున విలపిస్తూ రాత్రి నకిరేకల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. నా కళ్ళముందే నా కోడిని కర్రతో కొట్టి కాళ్లు విరగొట్టాడని.. నాకు డబ్బులు వద్దు ఏమి వద్దు రాకేష్ కు శిక్ష పడాల్సిందేనంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. గంగమ్మకు సర్ది చెప్పేందుకు పోలీసులు ఎంత ప్రయత్నించినా వినలేదు. దీంతో చేసేది ఏమీ లేక నకిరేకల్ పోలీసులు.. గ్రామానికి వచ్చి పంచాయతీని పరిష్కరిస్తామని సర్ది చెప్పారు.



# హోర్డింగ్లపై వివరణ ఇవ్వండి

### మున్సిపాలిటీల్లో హోర్డింగ్ల ఏర్పాటు నిబంధనలపై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**దశ, హైదరాబాద్:** రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో హోర్డింగ్ల ఏర్పాటులో ద్వంద్వ నిబంధనలు పాటిస్తున్నారన్న ఆరోపణలపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఎంఏ యూడీ ముఖ్య కార్యదర్శి, మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్, అసి స్టెంట్ కమిషనర్ (ప్రకటనలు) తదితరులకు నోటీసులు జారీ చేసింది.. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జీహెచ్ఎంసీ పరిధిలో 15 అడుగుల కంటే ఎత్తున్న అన్ని ఎస్ఈడీ హోర్డింగ్లను తొల గించాలని ప్రభుత్వం జీవో 68 జారీ చేసింది. తొలగింపు చర్యలను నిలిపివేయాలని కోరుతూ 2024, జనవరి 25 నుంచి 2025, జూన్ 26 వరకు 19 సార్లు వినతిపత్రాలు సమర్పించినా అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదంటూ తెలంగాణ ఔట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సహా 53 ప్రకటన సంస్థలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. కొన్ని ప్రకటన సంస్థలకు ఇచ్చిన సడలింపును తమకు అమలు చేసేలా అధికారులను ఆదేశిం చాలని కోరారు. ఈ పిటిషన్ జస్టిస్ బి. విజయ్సేన్ రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ. 'ఎంపిక చేసిన కంపెనీలకు సడలింపు ఇవ్వడం చట్ట బద్ధంగా అన్యాయం. పిటిషనర్ అసోసియేషన్, దాని సభ్యులు మున్సిపల్, రాష్ట్ర చట్టాలను కచ్చితంగా పాటిస్తున్నారు. జీహెచ్ఎంసీ, పట్టణ స్థానిక సంస్థలకు ప్రకటన రుసుములలో ఏటా కోట్లాది రూపాయలను చెల్లిస్తోంది. రాష్ట్రంలో లక్ష మందికి పైగా వ్యక్తులకు ఉపాధి కల్పిస్తోంది. వీరిలో కొందరికి ఒకలా.. మరికొందరికి మరోలా నిబంధనలు వర్తింపజేయడం సరికాదు. పిటిషనర్ అసోసియేషన్ ఇచ్చిన వినతిపత్రాలపై నిర్ణయం తీసుకునేలా అధికారులను ఆదేశించాలి. 15 అడు గుల కంటే ఎక్కువ ఎత్తులో హోర్డింగ్ల ఏర్పాటుకు అనధికారిక ప్రతివాదులకు ఇచ్చిన సడలింపులను పిటిషనర్లకు వర్తింపజేయాలి' అని కోరారు. వాద నలు విన్న న్యాయమూర్తి.. తదుపరి విచారణ ఆగస్టు 6కు వాయిదా వేస్తూ ఆలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది విచారణ వాయిదా వేశారు



## గురు పౌర్ణమి సందర్భంగా మంచిరెడ్డి ప్రత్యేక పూజలు

**దశ, ఇబ్రహీంపట్నం :** గురు పౌర్ణమి సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి)లు ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగర కలాన్‌లో ప్రసిద్ధ "శ్రీ సాయి బాబా" ఆలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆధ్యాత్మిక సంప్రదాయాల పట్ల తన గౌరవాన్ని వ్యక్తం చేస్తూ, భక్తులతో కలిసి గురు పౌర్ణమి వేడుకలలో పాల్గొన్నారు.



## జలమండలి ఆధ్వర్యంలో వన మహోత్సవం

**దశ, హైద్రాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జల మండలి ఆధ్వర్యంలో హిమాయత్ సాగర్ జలమండలి పార్క్ లో గురువారం వన మహోత్సవం2025 కార్యక్రమాన్ని చేపట్టింది. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ ఆధ్వర్యంలో ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమంలో జలమండలి డైరెక్టర్లు, అధికారులు కలిసి దాదాపు 200ల మొక్కలు నాటారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ సమీపంలోని జలమండలి పార్క్‌లో.. ఎకరం స్థలంలో పనస, మామిడి, శ్రీగంధం, నేరేడు వంటి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సీ డైరెక్టర్ ఆపరేషన్2 వి.ఎల్ ప్రవీణ్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్, టీవీ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్1 అమరేందర్ రెడ్డి, పర్సనల్ డైరెక్టర్ ముహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, సీజీఎం బ్రిజేష్, ఈఓ విజయకుమారి, జలమండలి డీసీఎఫ్ వెంకటేశ్వర్లు, ఆర్.ఎఫ్.ఓ నారాయణరావు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లతోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఆలోచనాసరళిలో మార్పు
## మంచిదేగా!

మనిషి మనస్తత్వం
మారుతువుంటుంది
ఆలోచనాసరళిలో భేదం
తెలిసిపోతుంది

ఒంటరిగున్నపుడు ఒకలాగా
పెళ్ళై జంటగా మరోగా
పిల్లలు కన్నాక ఇంకోలా
రూపాంతరమౌతుంది

ఆకారములో మార్పు
ఆలోచనలో నిట్టూర్పు
బరువు భాద్యతలు
విశ్రాంతి లేని జీవితం

సంపాదించాలన్న ఆశ
ఎదగాలన్న కోరిక
ఎప్పుడు సమాలోచన
అర్థం కాని ఆవేదన

నోరు కట్టుకొని
కూడబెట్టింది ఎందుకో
కడుపు మాడుచుకొని
సంసారం నడిపింది
ఎవరికొరకో

చివరకు మిగిలేది
చితికి చేరటానికేగా
బంధాలను తెంచుకొని
మట్టిలో కలిసి పోయేదేగా


మనిషి కన్న నోరులేని ప్రాణులే
నయమనిపిస్తుంది
ఏ పూట కా పూటతో
సర్దుకపోతాయి

దేవుడిచ్చిన వరం ప్రకృతి
డబ్బులు అవసరం లేకుండానే
కావలసినవి దొరుకుతాయి
బ్రతకటానికి సరిపోతాయి

మనిషి ఆలోచనతోనే
అన్ని ఇక్కట్లు,ఎన్నో కోరికలు
బంధాలతో సరిపెట్టుకొని
ఏ అనుబంధం లేకుండా
స్వేచ్ఛగా బ్రతకాలి,
ఈ జన్మను సాలించాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



వనస్థలిపురంలో మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్



# భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి

**దశ, ఎల్బీనగర్**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనం కోసం ఆలయానికి తరలివచ్చారు. సాయినాథుడి దర్శనానికి భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడిన తమ ఇష్టదైవం సాయిబాబాను దర్శించుకున్నారు. శ్రద్ధా - సబూరీ సిద్ధాంతాన్ని ప్రతిఫలించేలా, ఆలయంలో ఆధ్యాత్మికత వాతావరణం ఏర్పడింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్నదానం, పవిత్ర రుద్రాభిషేకాలు, గురుపూజలు వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దిల్ సుఖ్ నగర్ తోపాటు వివిధ ఆలయాల్లో సాయిబాబా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

### అన్నదానాలు.. మహిళలకు చీరెల పంపిణీ

మన్సూరాబాద్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలోని షిరిడి సాయిబాబా దేవాలయంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసిన భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మొద్దు నర్సింహారెడ్డి, మోహన్ రెడ్డి, సాయినాథ్, రామచంద్రారెడ్డి,

**పూజలు చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు**

మన్సూరాబాద్ డివిజన్ లో భోజనం వడ్డిస్తున్న కార్పొరేటర్ కొప్పుల



సత్తయ్య, జగన్మోహన్ రెడ్డి, రవిందర్ రెడ్డి, బాల మురళి, మీనేష్, హరీష్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, చంద్రశేఖర్, నవీన్, మంగారెడ్డి పాల్గొన్నారు.

### వనస్థలిపురం డివిజన్ లో...

వనస్థలిపురం డివిజన్ లోని శ్రీ శ్రీనివాసపురం కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీలోని సాయిబాబా ఆలయాల్లో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి భక్తులతో కలిసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో శ్రీ శ్రీనివాసపురం కాలనీ ప్రెసిడెంట్ మధు, లక్ష్మీనారాయణ, స్థానికులు హరిందర్ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, ప్రశాంత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ బాలాజీ, కాలనీవాసులు వేములయ్య గౌడ్, క్రిస్టియన్ కాలనీ హరిందర్ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్ పాల్గొన్నారు

### హయత్ నగర్ డివిజన్ లో...

హయత్ నగర్ డివిజన్ లోని కమలానగర్ రామాలయంలో నిర్వహించిన గురు పూర్ణిమ వేడుకల్లో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమలానగర్ కాలనీ అధ్యక్షుడు టీవీ రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సుభద్ర నగర్ కాలనీ అధ్యక్షుడు లక్ష్మణస్వామి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు దివాకర్, గణేశ్, శివయ్య, కిషన్ రావు, కుశల్ కుమార్, సంగ్రామ్, జగదీశ్, మదన్ రెడ్డి, శ్రీనివాస్, విష్ణు, సత్యనారాయణ యాదవ్ , బీజేపీ నాయకులు పారంద మహేశ్ , ఎర్రవెలి సత్యనారాయణ పాల్గొన్నారు.

### ప్రత్యేక పూజలు చేసిన మాజీ కార్పొరేటర్లు


గురుపౌర్ణమి సందర్భంగా బీఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వైదేహి నగర్ కాలనీలో, వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో, చైతన్యపురి డివిజన్ శ్రీ వెంకటసాయినగర్ కాలనీలో, నాగోల్ డివిజన్ జైపురి కాలనీలోని సాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీ గాయత్రి నగర్ బ్యాంకు కాలనీలో సాయిబాబా దేవాలయంలో బాబాను దర్శించుకొని, అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. వనస్థలిపురం డివిజన్ లోని ప్రశాంత్ నగర్, శ్రీ శ్రీనివాస పురం, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ బాలాజీ నగర్, కామలానగర్ లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. వినోద్ రెడ్డి గణేష్ టెంపుల్ దగ్గర గురుపౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన సద్గురు భూతం అన్వీరానంద బాబా సమితి నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం మహిళలకు చీరెలు పంపిణీ చేశారు.

## డ్రగ్స్ కేసులో కదులుతున్న డొంక!

**మొదటి పేజీ తరువాయి**

నోటీసులు జారీ చేశారు. వాక్ కోరా పబ్ యజమాని రాజా శేఖర్, కోరా పబ్ యజమాని పృథ్వి వీరమాచినేని, బ్రాడ్‌వే పబ్ యజమాని రోహిత్ మాదిశెట్టిపై కేసులు నమోదయ్యాయి. ఈ ముగ్గురు సూర్యతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు గుర్తించారు. సూర్య తన రెస్టారెంట్ , కారును డ్రగ్స్ నిల్వ సరఫరా కేంద్రంగా ఉపయోగించాడు. అతను నిక్ అనే నైజీరియన్ సరఫరాదారుడికి డిజిటల్ చెల్లింపుల ద్వారా రూ. 1.39 లక్షలు , రూ. 41,000 ATM ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసినట్లు గుర్తించారు.

డ్రగ్స్ హైదరాబాద్‌లోని టెకీలు, వైద్యులు, పబ్ డైరెక్టర్లు, వ్యాపారవేత్తలకు సరఫరా చేశారు. మొత్తం 15 మంది వ్యాపారవేత్తలపై కేసులు నమోదయ్యాయి, వీరిలో యశ్వంత్, జస్వంత్, నవదీప్, పవన్, రాహుల్, విక్రమ్ రెడ్డి, తనుజ్, రోహిత్ మాదిశెట్టి వంటి వారు ఉన్నారు. ప్రిజం, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్, బ్లాక్ 22, వాక్ కోరా, బ్రాడ్‌వే వంటి పబ్‌లలో డ్రగ్ వినియోగం కోసం ప్రత్యేక గదులు అందించినట్లు సూర్య పోలీసులకు చెప్పాడు. సూర్య మరియు ఇతర అరెస్టయిన వ్యక్తులపై NDPS యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయి .



## అర్వపల్లి లో బీజేపీ నాయకుల పూజలు



**దశ, అర్వపల్లి :** గురుపౌర్ణమి సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామంలో పలు ఆలయాలలో సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల గురువు చిప్పలపల్లి మల్లేశంని సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు కూర శంకర్, నాగారం మండల అధ్యక్షులు కుంభం కరుణాకర్, తిరుమలగిరి టౌన్ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు బింగి సుజాత, నాగయ్య, రాములు, నీల కృష్ణయ్య, అశ్విన్, బింగి రమేష్ , పాకా వీరేష్ మరియు తిరుమలగిరి మండల బిజెపి నాయకులు దీన్ దయాల్, మేడబోయిన యాదగిరి, మూల వెంకట్రెడ్డి, ఇమ్మడివెంకటేశ్వర్లు, కొండ సోమయ్య, రూపాని వెంకన్న, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధిని తరిమికొట్టాలి

### డీఎంహెచ్ వో పాపారావు



**దశ, ఎల్బీనగర్ :** భారతదేశంలో క్షయ వ్యాధి(టీబీ)ని తరిమికొట్టాలని, ప్రజలందరూ తప్పనిసరిగా ప్రతి ఏడాది వైద్యపరీక్షలు చేయించుకుని, ఆరోగ్యంగా ఉండాలని డీఎంహెచ్ వో పాపారావు, కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి సూచించారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో(పీహెచ్ సీ) హెల్త్ క్యాంపు నిర్వహించారు. కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా టీబీగ్రస్తులకు నిత్యావసర వస్తువులు, మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశంలో 2025కి టీబీని నిర్మూలించాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. అందులో భాగంగా టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా రూ. 500 పింఛన్ తోపాటు ప్రతి నెలా పౌష్టికాహారాన్ని ఇస్తున్నారని తెలిపారు. హెల్త్ క్యాంపులో 200 మందికి పైగా ప్రజలు పరీక్షలు చేయించుకున్నారన్నారు. కార్యక్రమంలో వైద్యులు మిసభ షహీన్, హరీష్, సోహెల్, ల్యాబ్ టెక్నీషియన్స్ సాగర్, వంశీ , ఏఎన్ఎంలు వినోద, మంజుల, పార్వతి, నాయకులు ఎల్లప్ప, పారంద మహేశ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ యార్డ్ 10 రోజుల్లో తొలగించండి : మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి



**దశ, హయత్ నగర్:** పెద్ద అంబర్ పేట్ లక్ష్మారెడ్డి పాలెం లో ఉన్న సర్వీస్ రోడ్లో అక్రమ పార్కింగ్ మరియు లారీ పార్కింగ్ యార్డ్ సమస్యలపై కాలనీ సభ్యులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ను కలిసి గురువారం వినతి పత్రం అందించడం తో ఎమ్మెల్యే ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, హయత్ నగర్ సిఐ నాగరాజు ట్రాఫిక్ ఎస్ ఐ బోలిశెట్టి శ్రీనివాస్ స్థానిక మాజీ కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి మరియు కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించారు. రెసిడెన్షియల్ జోన్ లో ఉన్న పార్కింగ్ యార్డ్ ను 10 రోజుల్లో తరలించాలని లేని పక్షం లో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పార్కింగ్ యార్డ్ యజమానికి కమిషనర్ నోటీస్ లు జారీ చేయటం జరిగింది,సర్వీస్ రోడ్ లో అక్రమ పార్కింగ్ చేసిన వాహనాలకు పోలీస్ లు చలానా లు విధించారు. రేపటి నుండి ఎలాంటి పార్కింగ్ చేయకూడదని సీఐ నాగరాజు వాహనదారులను హెచ్చరించడం జరిగింది.కాలనీ లో రోజు పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని పంపాలని కాలనీ వాసులు కోరడం తో రేపటి నుండి గస్తీ పెంచుతామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు...



## పనిచేసే నాయకులకు పార్టీ పదవులు : అభిషేక్ రెడ్డి

**దశ, తుర్కయంజాల్ :** పనిచేసే నాయకులకు పార్టీ పదవులు వస్తాయని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బి బ్లాక్ ముఖ్య నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిధులు తెచ్చి అభివృద్ధి తో పాటు అన్ని పథకాలు ఇస్తున్నామని , ఈ విషయాలను గ్రామాలలో ప్రజలకు తెలపాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీల మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు మాజీ జడ్పీటీసీలు మాజీ చైర్మన్లు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు .

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**దశ, ఇబ్రహీం పట్నం :** గురుపౌర్ణమి సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ శ్రీ సాయిబాబ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, టిపిసిసి సభ్యులు & ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి లు పాల్గొని ప్రతీక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కొత్త కురుమ శివకుమార్, సైదయ్య, మహేష్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## సాయినాథుడికి అభిషేకాలు పూజలు


### గురు పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో గురు పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు దేవాలయాలకు వచ్చి అర్చకులు జరిపిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం ముర్రేడు బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దత్త సాయి మారుతి ధ్యాన మందిరంలో సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం, భవాని ఆలయంలో కూడా భక్తులు పోటెత్తారు. దేవుళ్లను సందర్శించుకున్న వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నసంతర్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



# అవినీతి సామ్రాట్ సీఎం రేవంత్

- సీఎం రేవంత్ 420 మాటలు తప్ప చేతల్లేవు
- తులం బంగారం లేదు.. రూ.2500 ఇచ్చేది లేదు
- సీఎం రేవంత్ పాలనపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అసహనం



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ ప్రభుత్వం మారిందని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు. గురువారం ఎమ్మెల్సీ కవిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగింది. ఈ సందర్భంగా కవితకు మహిళలు తెలంగాణ జాగృతి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇక్కడ నుండి పాదయాత్రగా బస్టాండ్ చౌరస్తా లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి విస్తృతస్థాయి సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు మహిళలకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇంతవరకు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. అదేవిధంగా తులం బంగారం పెంచిన పింఛన్ డబ్బులను నేటికీ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని సీఎం రేవంత్ రెడ్డిని మహిళలు ప్రజలు నిలదీయాలన్నారు.

### కొత్తగూడెంకు ఎయిర్పోర్ట్ అవసరం..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పెద్ద పెద్ద పరిశ్రమలు ఉన్నాయని ఈ ప్రాంతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు చాలా అవసరమని ఇందుకోసం తెలంగాణ జాగృతి తరపున కేంద్రంతో పోరాటం చేస్తానన్నారు. జిల్లా కేంద్రంలో ఐటిసి నవభారత్ కేటీపీఎస్ హెవీ వాటర్ ప్లాంట్ పవర్ ప్లాంట్స్ సింగరేణి లాంటి పెద్ద పెద్ద పరిశ్రమలు ఉన్నాయని ఇంకా కొత్త పరిశ్రమలు రావాల్సి అవసరం ఉందన్నారు. కొత్త పరిశ్రమలు వస్తే నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు కొరకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. అనేకమంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న సింగరేణి కంపెనీకి సంబంధించిన బొగ్గు బ్లాక్ లను ప్రవేట్ పరం చేస్తే సహించబోమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

సింగరేణిలో సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. అనంతరం సిఐటియు, ఇతర సంఘాల నుండి అనేకమంది తెలంగాణ జాగృతిలో చేరడం జరిగింది. వారందరికీ కవిత తెలంగాణ జాగృతి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు పెంచండి స్వచ్ఛమైన గాలి పీల్చండి : వీరయ్య

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** చెట్లను పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి అందడంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం కొత్తగూడెం నియోజకవర్గంలోని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమానికి పొదెం వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో కూడా చెట్లను పెంచినట్లయితే మంచి ఆక్సిజన్ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ సురేష్ వరుణ్ సాంబ యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం టౌన్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## సోలార్ పనులు జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు: సింగరేణి ఛైర్మన్ బలరాం



**దశ, భద్రాద్రి కొత్తగూడెం**

రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. సింగరేణి భవన్ లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు సంబధిత కాంట్రాక్టర్లతో ప్రత్యేకించి సమీక్షించారు. మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియపై ఆయన నిశితంగా సమీక్షించారు. ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయకుండా తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు. మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బి.ఇ.ఎస్.ఎస్)వ్యవస్థ పనులను కూడా ఆగస్టులోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కాగా కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకం కింద సింగరేణిలో వివిధ భవనాలపై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణరావు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్)బి.సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్)ఫిజరాల్డ్, పీపీడీ(హెచ్ఓడీ)విశ్వనాథరాజు, సంబంధిత ఏరియా ఇంజినీర్లు, సోలార్ ప్లాంట్ల ఇంజినీర్లు, వర్క్ షాప్ ఇంజినీర్లు వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోతుల దాడి ఘటన ... కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి



**దశ హుజురాబాద్:** కోతుల దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న హుజురాబాద్ తహసీల్దార్ కార్యాలయ కాంట్రాక్ట్ ఉద్యోగి బూర సుదర్శన్ (55) గురువారం కన్నుమూశారు. గత నెల రోజులుగా ఎంజీఎం ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం అలుముకుంది. వివరాల్లోకి వెళ్తే, సుదర్శన్‌ను నెల రోజుల క్రితం ఆయన ఇంటి వద్ద కోతులు దాడి చేసి కుడి కాలుపై తీవ్రంగా గాయపరిచాయి.

## తేనెటీగల పెంపకంపై శిక్షణ

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో మహిళలకు తేనె టీగల పెంపకంపై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ అగర్తల వెస్ట్ త్రిపుర వారిచే ఉచిత శిక్షణతో పాటుగా సంబంధిత పరికారాలను ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేలా ప్రోత్సహిస్తుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం వారు జీకేఓసి వీకేఓసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలకు చెందిన నిర్వాసితులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పెనగడప రామవరం రుద్రంపూర్ ధన్బాద్ గరీబ్ పేట్ పెనుబల్లి చుంచుపల్లి



మండలం రాంపూర్ తిప్పనపల్లి అంబేద్కర్ నగర్ సీతంపేట్ 3 ఇంక్లైన్ 4 ఇంక్లైన్ వనమా నగర్ ప్రశాంతి నగర్ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళాలు తమ దరఖాస్తులను కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ నందు ఈనెల 16 లోపు అందజేయాలని ఏరియా జిఎం శాలెం రాజు పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

**దశ భద్రాద్రి కొత్తగూడెం:** లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో గురువారం గురు పౌర్ణమి సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా యోగా గురువులకు ప్రధానోపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ ట్రెజరర్ శ్రీశైలం జయకుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా యార అశోక్

**దశ, ఇబ్రహీంపట్నం :** యాచారం మండలంలోని గడ్డమల్లయ్యాగూడ ముదిరాజ్ సంఘం నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా యార అశోక్ ముదిరాజ్ , ఉపాధ్యక్షుడు గా యార మల్లయ్య , కార్యదర్శి గోదాసు కృష్ణయ్య ,కోశాధికారిగా యార వెంకటేష్ , సంయుక్త కార్యదర్శి యార భిక్షపతి లతో కూడిన పూర్తిస్థాయి కమిటీని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. కమిటీలో సలహాదారులుగా 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు యార అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ముదిరాజ్‌ల ఐక్యత కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు..

## గ్రామ స్వరాజ్య స్థాపనే కాంగ్రెస్ లక్ష్యం: ఎమ్మెల్యే మల్ రెడ్డి

### మంచాల మండలంలో 108.50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**దశ, మంచాల :** గ్రామ స్వరాజ్యం స్థాపన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం రోజున మంచాల మండల పరిధిలోని లింగంపల్లి తాళ్లపల్లిగూడ తిప్పాయిగూడ చిత్తాపూర్ రంగాపూర్ చీదేడు గ్రామాల్లో పర్యటించినఆయన రూ.108.50 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో మంచాల మండలంను అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉంచారని ఏ ఒక్క గ్రామంలో అభివృద్ధి జరుగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే అత్యధిక నిధులు తీసుకొచ్చి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచి గ్రామ స్వరాజ్యం స్థాపించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి భూపతిగల్ల మహిపాల్ పాండురంగారెడ్డి గుండమోని జయమ్మ మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య యాదవ్ వింజమూరి ప్రేమాకర్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గోరె వీరేష్ గౌడ్ పెర్క మూర్తి జిలమోని సత్తయ్య నూతనగంటి సధానందం జెనిగ వెంకటేష్ అనంగల్ల యాదయ్య సుంకరి పాండరీనాథ్ ఎర్పుల యాదయ్య కిషన్ నాయక్ కారింగు జంగయ్య గౌడ్ ముచ్చర్ల వెంకటేష్ గుడిమల్ల చంద్రయ్య మాసయ్య గౌడ్ మార సురేష్ బూరుగు ఐలేష్ యాదవ్ అశ్వల బాలరాజు

